జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 19 ఆగస్టు 2025 పేజీలు : 10






2 లో..

### తెలుగువారి చత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ – ఎమ్మెల్యే బిఎల్ఆర్

## అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక
# దృష్టి కేంద్రీకరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆగస్టు 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పారిశుధ్యం పై ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. జిల్లాలో పలు గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, ప్రజలు కుక్కకాటుకు గురవుతున్నారని, అందువలన ప్రజలు కుక్కలనుండి జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ విషయంపై జిల్లా పంచాయతీ అధికారి మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి వహించాలని అన్నారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రత్యేకించి అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలల్లో టాయిలెట్లు, పారిశుధ్యం పై ప్రత్యేక ...మిగతా 2లో






### గాజపై జరుగుతున్న మారణ హోమాన్ని ఆపండి

7 లో..



### ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పోలీస్ గ్రీవెన్స్ డే

2 లో..

### పాఠశాలను అన్ని సౌకర్యాలు ఉన్న భవనానికి మార్చాలి

12 లో..

## రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేస్తే ...
# మునుగోడు దరిద్రం పోతది

2లో

ఎమ్మెల్యే పదవిని అడ్డుగా పెట్టుకొని కాంట్రాక్టు పనుల కోసం తిరిగే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తే ఈ ప్రాంతం దరిద్రం పోతుందని బిఆర్ఎస్ నేతలు ఎద్దేవా చేశారు. నీవు మునుగోడు స్థానికుడవు కావు, ఏరోజైనా ఇక్కడి నుంచి వెళ్లిపోయేవాడివే, నువ్వు ఎమ్మెల్యే గా ఉన్నా రాజీనామా చేసినా ఈ ప్రాంత ప్రజలకు ఒరిగేదేమీ లేదని విమర్శించారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు విలేకరులతో మాట్లాడుతూ మండిపడ్డారు.



# రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేస్తే ...మునుగోడు దరిద్రం పోతది

**నీవు స్థానికుడవు కాదు.. అభివృద్ధి నీకు పట్టదు.. ఎప్పుడైనా వెళ్లిపోయే వాడివే**

**14 ఏళ్లలో మునుగోడులో అభివృద్ధి ఎక్కడ చేశావని నిలతీత**

**మునుగోడు అభివృద్ధి అంతా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిందే**

**ఏ గ్రామానికైనా వస్తాం నీవు చేసిన అభివృద్ధి ఎక్కడో ప్రజలకు చూపించాలని సవాల్**

**కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బూట్లు నాకిన వాళ్లతో జాగ్రత్త**

**ప్రభాకర్ రెడ్డి కొంప ముంచారు.. నీ కొంప ముంచడానికి వచ్చారు**

**పార్టీలు మారే జంపు జిలానీలతో మాట్లాడిస్తావా..!**

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 18, (ప్రజాజ్యోతి) :**

ఎమ్మెల్యే పదవిని అడ్డుగా పెట్టుకొని కాంట్రాక్టు పనుల కోసం తిరిగే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తే ఈ ప్రాంతం దరిద్రం పోతుందని బిఆర్ఎస్ నేతలు ఎద్దేవా చేశారు. నీవు మునుగోడు స్థానికుడవు కావు, ఏరోజైనా ఇక్కడి నుంచి వెళ్లిపోయేవాడివే, నువ్వు ఎమ్మెల్యే గా ఉన్నా రాజీనామా చేసినా ఈ ప్రాంత ప్రజలకు ఒరిగేదేమీ లేదని విమర్శించారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు విలేకరులతో మాట్లాడుతూ మండిపడ్డారు. ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని విమర్శించారు. దీనికి స్పందనగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్టర్ల కోసం ఎమ్మెల్యే పదవిని అడ్డం పెట్టుకొని తిరగడం రాజగోపాల్ రెడ్డికి అలవాటేగా అని నిలదీశారు. ఎల్బీనగర్ నుంచి పోటీ చేస్తే మంత్రి పదవి వచ్చేదని, కానీ మునుగోడు ప్రజల కోసమే ఇక్కడికి వచ్చానని చెప్పుకుంటున్న నీవు మంత్రి పదవి ఇవ్వలేదంటూ ప్రచారం ఎందుకు చేసుకుంటున్నావని ధ్వజమెత్తారు. నిత్యం నీవే మంత్రి పదవి జపం చేస్తున్నందుకే మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు ప్రజల కోసమే నిన్ను నిలదీశాడని, నీ కాంట్రాక్టు మాయాజాలాన్ని ప్రజలకు వివరించాడని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలను రోడ్లను, కృష్ణ నీటిని, తండాలను గ్రామపంచాయతీలుగా అభివృద్ధి చేశాడన్నారు. చౌటుప్పల్ లో 100 పడకల ఆసుపత్రిని, మర్రిగూడెంలో 30 పడకల ఆసుపత్రిని, చౌటుప్పల్, చండూర్ లను మున్సిపాలిటీలుగా, గట్టుప్పల్ ను మండలం గా, చండూరు, చౌటుప్పల్ లను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసిన ఘనత కూడా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికే దక్కింది అన్నారు. చర్లగూడెం ప్రాజెక్టు 75 శాతం పూర్తి చేశాడని మిగిలిన 20 శాతం పూర్తి చేయడానికి నీకు చేతకావడం లేదని నిలదీశారు. ప్రతి గ్రామానికి రోడ్లు తాగునీటి సౌకర్యం కల్పించాడన్నారు. ఏ గ్రామంలోనైనా నీవు ఒక్క అభివృద్ధి పని నైనా మంజూరు చేయించినట్టు నిరూపించగలవా అని నిలదీశారు. ఇప్పటికీ టిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతోనే పనులు జరుగుతున్నా యన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తేవడం చేతకాక సొంత ప్రభుత్వంలో మంత్రి పదవి పేరుతో కాంట్రాక్టర్ పనుల కోసం బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ రాజగోపాల్ రెడ్డి కాలం వెళ్ళదీస్తున్నాడని విమర్శించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారే కొందరు చెంచా గాళ్లు అసెంబ్లీ ఎన్నికల వరకు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బూట్లు నాకారని, ఇప్పుడు నీ బూట్లు నాకడానికి వచ్చారని ధ్వజమెత్తారు. అలాంటి నీచమైన వాళ్లతో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని విమర్శింప చేయడం నీకు సమంజసమే నా అని నిలదీశారు. ప్రభాకర్ రెడ్డి వెంట ఉండి ఆయన కొంపముంచిన కొందరు ఇప్పుడు నీ కొంపలో చొరపడ్డారన్నారు. వాళ్లని నమ్మితే వచ్చే ఎన్నికల్లో నీ పరిస్థితి అంతే సంగతులు గా మారుతుందని హెచ్చరించారు . గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మండల కేంద్రంలో ని 255 సర్వేనెంబర్లో పేదలకు భూములు పంచిందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించింది అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మీరు ఎమ్మెల్యేగా పేదల భూములను పోలీస్ బెటాలియన్ పేరుతో గుంజుకుంటున్నారని ధ్వజమెత్తారు. 14 ఏళ్లుగా ఈ ప్రాంతానికి ప్రజాప్రతినిధిగా ఉంటూ ఏ గ్రామంలో ఏ ఒక్క అభివృద్ధి పనిని చేయకుండా ఉత్తర ప్రగల్బాలు పలుకుతూ, వందిమాగదులతో ప్రచారం చేయించుకుంటున్న రాజగోపాల్ రెడ్డి ఇకనైనా మాటలు మాని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు నర్రి నరసింహ, జిల్లా నాయకులు శివరాత్రి కవిత సాగర్, ఆందోజు శంకరాచారి, జక్కిడి ధన్వంత రెడ్డి, మండల నాయకులు, మాజీ సర్పంచులు ,మాజీ ఎంపీటీసీలు, తెలంగాణ బిక్షం, నల్పరాజు రమేష్, ఆడెపు సురేష్, తెలంగాణ బిక్షం, నల్పరాజు స్వామి, చిలువేరు లారీ బిక్షం, మైలా యాదవరెడ్డి, జక్కర్తి పాపయ్య, వడ్డేపల్లి రాములు సాగర్, జక్కడి ఆదిరెడ్డి, రాచకొండ గిరి, కట్టెల బిక్షపతి, దోటి జంగయ్య, పెంటయ్య, పాండురంగ నాయక్, రాసాల వెంకటేష్, ఉప్పల ఆంజనేయులు, రాజకొండ గిరిబాబు, మురిదొడ్డి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి చత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, ఆగస్టు 18,( ప్రజాజ్యోతి ):**

బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మొగలాయులపై పోరాడిన యోధుడు, తెలుగువారి చత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. పాపన్న గౌడ్ 375వ, జయంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్న కులంలో పుట్టి గోల్కొండ కోటకు రాజు అయిన ఘనత పాపన్న గౌడ్ కే దక్కిందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వారందరినీ కూడ గట్టి మొగలాయిలు, నిజాం నవాబులతో పోరాడిన ధీరుడు పాపన్న గౌడ్ అని అన్నారు. అయినప్పటికీ చరిత్రలో ఆయనకు అంతటి గుర్తింపు రాకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. అలాంటి పోరాట యోధుని ఘనతను భావితరాలకుతెలియజేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. పాపన్న గౌడ్ చరిత్రను వివరించే పుస్తకాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మహేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, శంకరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పోలీస్ గ్రీవెన్స్ డే

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

**ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యం**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్గొండ ఆగస్టు 18(ప్రజా జ్యోతి)
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 38 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి తెలిపారు.ఎస్పీ ఆఫీస్ కి,పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.



# అధికారులు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. రామన్న 15 రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండి ఎవరు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసిన నేపథ్యంలో ఎరువుల కొరత లేకుండా చూడాలని చెప్పారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ఆయా శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించి వివిధ ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయడమే కాకుండా, వాటి లబ్ధిని సకాలంలో లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కాగా ఈ సోమవారం మొత్తం 69 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 32, రెవెన్యూ శాఖకు 37 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామోత్సవ్ క్రీడలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ కె. సీతారామా రావు, ఇన్చార్జి డిఆర్ఓ వై అశోక్ ఆర్డీవోలు రమణారెడ్డి శ్రీదేవి డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



# వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత.. బీట్ ఆఫీసర్ వెంకన్న



**కోదాడ టౌన్,ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):**

కోదాడ, వన్య ప్రాణుల సమరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత మీ ప్రాంతంలో గాని మీ పొలాలలో గాని ఏమైనా వణ్యప్రాణులు వచ్చినట్లయితే వాటిని సంరక్షించి ఫారెస్ట్ వారికి తెలియజేయాలని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఏ వెంకన్న అన్నారు. ఆదివారం కోదాడ పట్టణానికి చెందిన చింతా భాస్కర్ గొర్ల మఠంపల్లి మండలం పెదవీడు ప్రాంతంలో గొర్ల మేపుతుండగా గొర్ల మందలో అనుకోకుండా జింక గొర్ల మందలో చేరి ఒక బిడ్డకు జన్మనిచ్చి బిడ్డను వదిలేసి జింక వెళ్లిపోయింది. వీరు గొర్లను మేపుకోవటానికి అల్లిస్తుండగా గొర్లమందలో ఈ జింకపిల్ల కనిపించింది. ఉన్న పాటను అలాగే వదిలేస్తే ఏమైనా చంపేస్తాయి అని ఆ జింక పిల్లను తీసుకొని వచ్చి సంబంధిత ఫారెస్ట్ వారికి ఫోన్ చేయగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆదిత్య ఆదేశాల మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకన్న వచ్చి ఆ పిల్లను తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జింక పిల్లను ముందుగా ఫీడింగ్ ఇచ్చి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దేశాల మేరకు వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం లైన వరంగల్, హైదరాబాద్ కేంద్రాలలో ఏదో ఒకదానికి తరలిస్తామని తెలిపారు.

## పంచ కట్టు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**మల్లేపల్లి,ఆగస్టు 18, ( ప్రజా జ్యోతి):**

మల్లెపల్లి మండల కేంద్రంలోని కేవిఆర్ ఫంక్షన్ హాల్లో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కట్ట వెంకట్ రెడ్డి గారి కుమారులు శ్రీయాన్స్ రెడ్డి, దేవాన్ష్ రెడ్డి నూతన పంచ కట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్,నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, టిపిసిసి సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణు రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,మేకల శ్రీనివాస్ యాదవ్, ఏడ్పుల గోవింద్ యాదవ్, మాజీ జడ్పీటీసీ సలహాదారు



యుగంధర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,మండల ముఖ్య నాయకులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి షాపులను తనిఖీ చేయాలంటున్న అభ్యుదయ యూత్ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు

### నకిలీ వస్తువులు అమ్ముతూ.. జీరో బిల్లులు ఇస్తున్నారంటూ సిటిఓ కార్యాలయంలో కంప్లైంట్

**కోదాడ టౌన్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఉన్న మార్వాడి షాప్ లను తనిఖీ చేయాలంటూ కోదాడ పట్టణానికి చెందిన అభ్యుదయ యూత్ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు కంప్లైంట్ లెటర్ ను ఏ సి టి ఓ సంధ్యకు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు మాట్లాడుతూ... ఈనెల 16వ తారీఖున



కూరగాయల మార్కెట్ వెనుక మహదేవ్ బ్యాంగిల్స్ షాప్ నందు తమ కుటుంబ సభ్యులతో దుస్తులు కొనుగోలు చేశామని అవి ఇంటికెళ్లి చూసుకొనగా నాణ్యత లేకుండా ఉన్నాయని తిరిగి షాప్ యజమానికి ఇవ్వగా అతను నిరాకరించాడని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే తమకు ఎటువంటి జిఎస్టి నెంబర్లు లేనటువంటి జీరో బిల్లుని తమకు అంటగట్టాడంటూ ఈ సందర్భంగా తెలిపారు. కోదాడ పట్టణ వ్యాప్తంగా ఉన్న వివిధ మార్వాడి మరియు రాజస్థాన్ షాపుల నందు తనిఖీ చేసి నకిలీ వస్తువులను గుర్తించాలని అలాగే జీరో బిల్లులను ప్రజల అంటగడుతున్న వారిపై చర్యలు కూడా తీసుకోవాలాంటు ఈ సందర్భంగా అభ్యుదయ యూత్ అధ్యక్షులు నాగరాజు తెలిపారు.

## గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి : నూనె నాగన్న.

**నడిగూడెం, ఆగస్టు 18, ప్రజా జ్యోతి:**

మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న డిమాండ్ చేశారు.



సోమవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కలవకుర్తి పట్టణంలో మహా త్మా గాంధీ విగ్రహం ధ్వంసం సంఘటన దురదృష్టకరమని, ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్ముని విగ్రహాన్ని ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకమని, విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఆలేరు, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):**

ఆలేరు కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు ఘనగాని శంకర్ గౌడ్ సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో గతంలో ఎవరూ చేయని అభివృద్ధి పనులు బీర్ల ఐలయ్య గారు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నా మాతృపార్టీ, తిరిగి చేరడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. అలాగే గీత కార్మిక సంఘం భవనానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించినందుకు ఎమ్మెల్యే ఐలయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: సిహెచ్ఓ శారద.

**నడిగూడెం ,ఆగస్టు 18, ప్రజా జ్యోతి:**

గ్రామాల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద కోరారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు గాను ముంపుకు గురైన ఎస్సీ, బీసీ కాలనీల లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి,పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని,వేడి వేడి ఆహార పదార్థాలను తినాలని,వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్న ఈ ఆరోగ్య శిబిరాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ఆరోగ్య శిబిరంలో బిపి,షుగర్ ఉన్నవారికి,



జలుబు ఉన్న వారికి మాత్రలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, పబ్లిక్ హెల్త్ నర్స్ కేజీయ, సూపర్వైజర్ విజయకుమార్, ఏఎన్ఎంలు సుజాత, రాధ ఆశాలు లక్ష్మీ సునీత శ్రీలక్ష్మీ సైదమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**మల్లేపల్లి, ఆగస్టు 18,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు బీసీ ఐక్య కుల సంఘాల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథి గా పట్టణ గౌడ అధ్యక్షులు పందుల కోటయ్య గౌడ్ హాజరై వారు మాట్లాడుతూ మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ (1650–1710), గోల్కొండ ప్రాంతంలో ఇస్లామిక్ అరాచకాలను ధిక్కరించిన వ్యక్తి, వరంగల్, భువనగిరి, గోల్కొండలోని మొగలుల పాలకుల ఆధీనంలో ఉన్న కోటలపై దాడితో అగ్ర వర్ణాల పునాదులను కదిలించిన ధీశాలి.షాపూర్‌ను తన రాజధానిగా చేసుకుని, తెలంగాణ ప్రాంతంలోని కొలనుపాక, తాటికొండ, ఎలగందుల, చెర్యాల, హుస్నాబాద్, భువనగిరి, జనగామతో సహా అనేక ప్రాంతాలను పాలించిన నాయకుడు. 1710లో మొగలుల పాలకులకు వ్యతిరేకంగా జరిపిన భీకర యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వెన్నుచూపని వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న.యుద్దాలు వద్దురా కొడుకా.. మనది గీత వృత్తి, అది చేసే బతుకాలిరా' అని తల్లి అంటే.. 'తాటి చెట్టు ఎక్కితే ఏమొస్తదమ్మా, ముంత కల్లు తప్పా, కొడితే గోల్కొండను కొట్టాలి, రాజై పాలించాలి' అని బదులిచ్చిన శూరుడు పాపన్న.ఆ మహావీరుడి జయంతి సందర్భంగా, ఆయన వీరగాథలను స్మరించుకుంటూ ఆయనకు ఇవే మా ఘన నివాళులు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొండమల్లెపల్లి బహుజన నాయకులు అన్ని కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

**ఆలేరు, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):**

స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పురస్కరించుకొని సోమవారం ఆలేరు పట్టణంలో ఆయన విగ్రహానికి బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మొరిగాడి వెంకటేష్ గౌడ్, ఆలేరు పిఏసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం గౌడ్, మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్ బేతి రాములు, కల్లుగీత కార్మిక సంఘం చైర్మన్ ఘనగాని శంకర్ గౌడ్, జిల్లా మాజీ గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీ గొర్లమేకల పెంపకం డైరెక్టర్ జల్లి నరసింహులు, ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్లు పత్తి వెంకటేష్, పాశికంటి శ్రీనివాస్, పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుతాటి అంజన్ కుమార్, యువజన విభాగం ఉపాధ్యక్షులు ఆలేటి అజయ్ కుమార్, సీసా సత్య గౌడ్, మురిగాడి వెంకటేష్, ఘనగాని యాదగిరి గౌడ్, మొరిగాడి శ్రీశైలం, మైనార్టీ జిల్లా నాయకులు ఎండి. ఫయాజ్ ఖాన్ తో పాటు గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలో కాలనీల పరిశీలన

కాలనీలలో పర్యటిస్తున్న సిపిఎం నాయకులు



**ఆలేరు, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):**

ఆలేరు పట్టణంలోని పలు కాలనీలలో కనీస సౌకర్యలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఏం ఏ ఇక్బాల్, పట్టణ నాయకుడు మొరిగాడి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు పట్టణంలోని కాటమయ్య బస్తీ, ద్వారకా నగర్ కాలనీలలో సిసీ రోడ్లు, మురుగు కాలువలు లేకపోవడంతో రోడ్లు బురద గుంతలుగా మారి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న వైనంపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాలనీలను పరిశీలించారు. సోమవారం సిపిఎం పోరుబాట కార్యక్రమం సందర్భంగా, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.ఏ. ఇక్బాల్, పట్టణ నాయకుడు మొరిగాడి రమేష్ ఆధ్వర్యంలో సిపిఎం బృందం కాలనీలను సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా వర్షాలు పడటంతో కాలనీల్లో రోడ్లు బురద గుంతలుగా మారాయి. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడమే కష్టమైపోయింది. మున్సిపల్ అధికారులు, ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి అని విమర్శించారు. స్థానిక ప్రజలు కూడా సిపిఎం బృందం వద్ద తమ సమస్యలను వాపోయారు. చింతకింది గీతాంజలి ఇంటి నుంచి మైలారం రమేష్ ఇంటివరకు, అలాగే ఘనగాని మల్లేశం ఇంటి నుంచి మొరిగాడి వెంకటేష్ ఇంటివరకు సిసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చి దాదాపు పది నెలలు గడిచాయి. కానీ ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. పలు కాలనీలలో వీధి లైట్లు కూడా సరిగా లేవని, పాత వాటర్ ఫిల్టర్ ఏరియా, పాత ఎమ్మార్వో కార్యాలయం ప్రాంతం, కాటమయ్య బస్తీ, మైలారం రమేష్ ఇంటి వీధి, శివాలయం వీధి వంటి అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక చీకటిలో ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రజలు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని సిపిఎం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వడ్డేమాన్ బాలరాజు, ఎండి మతి, యాసారపు ప్రసాద్, ఎండి ఖలీల్, బర్ల సిద్ధులు, ఎక్కాకుల శీను, బేతి రఘురాములు, అంగిరేకుల భాగ్య, రుద్రవీణ పప్పి, రచ్చ రాజేష్, రచ్చ వజ్రమ్మ, కటకం పుష్పమ్మ, మొరిగాడి అనిత, కుదుదుల భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు

ఆలేరు, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి పురస్కరించుకొని కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు పట్టణంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దూపటి వెంకటేష్, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మొరిగాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ జమీందారులు, జాగిర్దారుల దౌర్జన్యాలను ఎదిరించి గోల్కొండ కోటను జయించిన మొనగాడు సర్దార్ సర్వాయి పాపన్న. ఆయనకు నిజమైన నివాళి విగ్రహాలకు దండలు వేసి ఆగిపోవడం కాదు, బహుజనులకు రాజ్యాధికార సాధన కోసం ఉద్యమాలు చేయడం అని అన్నారు. గౌడుల ఆరాధ్యుడు కాటమయ్య స్ఫూర్తితో వన సంరక్షణ చేపట్టాలని, పాపన్న స్ఫూర్తితో రాజకీయాలలో రాణించాలని పిలుపుని చ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో భాగంగా ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు కోసం ఈ రోజు భూమి పూజ జరగడం అభినందనీయం అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, జనగాం జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు దూడల చంద్రమౌళి, ఘనగాని మల్లేశం, ఘనగాని రాము, సుంకరి సృజన్ కుమార్, జనగాం సిద్ధులు, కళ్ళెం జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రాచకొండ ఎత్తిపోతల పథకం సాధించేవరకు పోరాటం

ఈనెల 22 న రాచకొండ ఎత్తిపోతల సాధన సదస్సు

కరపత్రాలు ఆవిష్కరించిన రైతు సంఘం నాయకులు

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసచారి

సంస్థాన్ నారాయణపురం,

ఆగస్టు 18, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాల కు సాగు జలాల కోసం రాచకొండ ఎత్తిపోతల పథకం మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజు శ్రీనివాసచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 22న సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాచకొండ ఎత్తిపోతల పథక సాధన కోసం పార్టీలకు అతీతంగా రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాచకొండ ఎత్తిపోతల పథకం సాధన సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మునుగోడు నియోజకవర్గం లో సాగునీటి ప్రాజెక్టులు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నార్నారు. ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం వాటిని మర్చిపోవడం తప్ప ప్రాజెక్టులు నిర్మించింది లేదన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతం సాగునీటి వనరులు లేక అభివృద్ధిలో వెనకబడిపోయిందన్నారు. రైతులు కార్మికులు నిరుద్యోగులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ వలస బతుకులను ఇంకా ఎన్నాళ్లు భరించాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అనేక పోరాటాల తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం శివన్న గూడెం ప్రాంతంలో చర్లగూడెం ప్రాజెక్టును మంజూరు చేసింది అన్నారు. ఈ చర్లగూడెం ప్రాజెక్టు ద్వారా వచ్చే సాగునీరు సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందదన్నారు. అన్ని గ్రామాల ప్రజలకు సాగునీరు అందాలంటే చర్లగూడెం ప్రాజెక్టు దగ్గర్లో రాచకొండ గుట్టల్లోకి నీటిని ఎత్తిపోయడానికి రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టును ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ నుంచి సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు కాలువల ద్వారా చెరువులను నింపుతూ సాగునీటిని నియోజకవర్గమంతా అందించవచ్చునని నిపుణులు పేర్కొంటున్నారన్నారు. ఈ రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసి చర్లగూడెం రిజర్వాయర్ తో పాటు పూర్తి చేస్తేనే రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. అందుకోసమే తాము రైతు సంఘాల ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా ప్రజలను ఏకం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంతో రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు కోసం చేసే ఈ పోరాటంలో అన్ని పార్టీలు రైతు సంఘాలు కార్మిక సంఘాలు అందరూ కలిసి రావాలని మునుగోడు నియోజకవర్గానికి శాశ్వతంగా సాగునీరు అందించడానికి ముందుకు రావాలని శ్రీనివాసచారి కోరారు. ఈ కార్యక్రమంలో గుజ్జ సింగిల్విండో చైర్మన్ దోద యాదిరెడ్డి, రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుర్కంటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దోనూరు నర్సిరెడ్డి, మల్లేపల్లి లలిత, దొంతగోని పెద్దులు, చింతకాయల నరసింహ, పిట్ట రాములు, గాజుల అంజయ్య, దోనూరు లక్ష్మారెడ్డి, సుర్వి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**తుర్కపల్లి మండలం, ఆగస్టు 18(ప్రజా జ్యోతి)**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జనహిత సేవా ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో యునైటెడ్ రూట్స్ సంస్థ ఉద్యోగులు నిషిత, మీనా లు విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీశైలం, కళాసికం బానులత లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదువుకుంటున్న విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవ ట్రస్ట్ ప్రముఖులు నరసింహమూర్తి, కళాసికం సరిత, ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**తుర్కపల్లి మండలం,ఆగష్టు 18(ప్రజా జ్యోతి)**



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీవో లెంకల గీతారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల చౌరస్తా లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గౌడన్న లు అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కొక్కొండ లింగయ్య గౌడ్ మాట్లాడుతూ రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిదన్నారు. పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది, గౌడ సంఘం సభ్యులు కొండం నాగరాజు గౌడ్,కే.నర్సింహులు గౌడ్, పి నర్సింహులు, రాజు, పోచయ్య , భాను, కైలాసం,కర్రే ఉపేందర్ ,నారా నాగరాజు, నారా బిక్షపతి , పెద్దోళ్ల చంద్రమౌళి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సిమెంట్ సహాయం

### లబ్ధిదారులకు సిమెంటు బస్తాలను అందజేస్తున్న జనగాం ఉపేందర్ రెడ్డి



**ఆలేరు, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి సహకారంతో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయంగా 17 ఇండ్లకు ఒక్కొక్క ఇంటికి 10 బస్తాల సిమెంట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేశ్ యాదవ్, మాజీ సర్పంచులు పిల్లలమర్రి శంకరయ్య, గాజుల నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దారా బాలస్వామి, గాజుల బాలరాజ్, ముద్దపాక గణేష్, బీస్ కిష్టయ్య, కాన్రాజ్ సురేష్, శివరాత్రి ఉప్పలయ్య, అన్నపురెడ్డి ఉదయ్, కోటగిరి బాబు, కాన్రాజశేఖర్, బారపాటి బాలయ్య తదితర నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోంగార్డు లింగయ్య 19వ వర్ధంతి



**రామన్నపేట ఆగష్టు 18 ప్రజా జ్యోతి**

ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో నక్సల్స్ ఎదురు కాల్పుల్లో అమరుడైన రామన్నపేట మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన హోంగార్డు ఇంజమూరి లింగయ్య 19వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని శోభనాద్రిపురం – లక్ష్మాపురం గ్రామాల కూడలిలో ఏర్పాటు చేసిన లింగయ్య విగ్రహానికి ఆయన సోదరీమణులు వర్కాల పార్వతమ్మ, బల్గూరి వసంత లు పూలమాలలు ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లుళ్ళు సూరజ్, గుణశేఖర్, కూతుర్లు సంధ్య,పుష్ప మనవరాలు మిషా,అనిక్షిత శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ పోర్టల్లో వివరాలు నమోదు చేయాలి

**-డీజేలకు అనుమతులు లేవు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి**

**-హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు గణేష్ నవరాత్రి**

**హుజూర్ నగర్ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**



హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని గణేష్ ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు పోలీస్ శాఖ రూపోందించిన ప్రత్యేక పోర్టల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని హుజూర్ నగర్ సర్కిల్ సి ఐ జి. చరమందరాజు కోరారు. హుజూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ లలో మండపంలో గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయుటకు ముందస్తుగా సమాచారం తీసుకుంటే మానిటరింగ్ చేయడం చాలా సులభతరం అవుతున్నందని తెలిపారు.ప్రతి మండపాల నిర్వాహకులు పోర్టల్లో తమ వివరాలు సమర్పించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వివరాలు ఖచ్చితంగా అన్లైన్లో ఉండాలన్నారు. గణేష్ ఉత్స వాల సందర్భంగా ఏలాంటి డీజేలకు అనుమతులు లేనందున నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఏలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని, ఏలాంటి సందేహాలు వచ్చిన వెంటనే పోలీస్ శాఖను సంప్రదించాలన్నారు. గణేష్ ఉత్స వాలను ప్రశాంత వాతవరణంలో ఆనందోత్సవాల మధ్య శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు.

# ఆలేరు పట్టణంలో వనమహోత్సవం

### ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శ్రీనివాస్

**ఆలేరు, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు లో భాగంగా సోమవారం ఆలేరు పట్టణంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. 9వ వార్డులో ప్రతి ఇంటికి పూల, పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులను కమిషనర్ బి. శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా 5వ వార్డులో తడి, పొడి మరియు హానికారక చెత్త వేరు చేయడం, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ




ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ బి. జగన్ మోహన్, వార్డు అధికారులు, ఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ డిమాండ్

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలో వర్షాలతో గుంతలు పడిన రోడ్లకు యుద్ధ ప్రాతిపదికన వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణంలోని జి.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పోచంపల్లి పట్టణ, మండల బీబీనగర్ మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులను సిపిఎం జెండాను మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ పోచంపల్లి నుండి పెద్దరావులపల్లి మీదగా భువనగిరికి వెళ్లే మార్గం పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి చెరువులను తలపిస్తూ ఎక్కడ గుంత ఉందో తెలియక అనేకమంది ప్రయాణికులు ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోవడం లేదా కాళ్లు చేతులు విరగడం జరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. జిల్లా వ్యాప్తంగా స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా , జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, పోచంపల్లి మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, బీబీనగర్ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పోచంపల్లి, బీబీనగర్ మండలాల కార్యదర్శి వర్గసభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, ప్రసాదం విష్ణు, యస్.డి ఉమర్, ఓవల్దాస్ సతీష్ పోచంపల్లి పట్టణ , మండల, బీబీనగర్ సంబంధించిన మండల కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, పత్తి బిక్షపతి, నెలి కంటి జంగయ్య, కోటా అశోక్, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, బోయపల్లి పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.



# బోధనభ్యాసన సామాగ్రి వలన విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుంది...!

## - టి ఎల్ ఎం మేళా లో మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్

**మిర్యాలగూడ, ఆగస్టు 18,( ప్రజాజ్యోతి ):**

బోధన అభ్యసన సామాగ్రి ( టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యం పెరుగుతుందని మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో టి







ఎల్ ఎం మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం పురోగతిలో బోధన అభ్యాసన సామాగ్రి యొక్క ప్రాముఖ్యత గణనీయంగా విస్తరించిందన్నారు. పాత మూస పద్ధతిలో కాకుండా అంది వచ్చిన పరిజ్ఞానాన్ని విద్యార్థులకు చేరువ చేసేందుకు టి.ఎల్.ఎమ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీనివలన విద్యార్థులు విషయ పరిజ్ఞానాన్ని తొందరగా అర్థం చేసుకొని నిష్ణాతులు అయ్యే విధంగా సహాయకారిగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 60 పాఠశాలల నుండి 75 టిఎల్ఎం మెటీరియల్ తీసుకురావడం జరిగిందన్నారు. వాటిలో ఉత్తమ ప్రదర్శనకు గాను 10 టిఎల్ఎం లను ఎంపిక చేసి జిల్లా స్థాయి ప్రదర్శనకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ మంగ్యా నాయక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# ఘనంగా కట్టమహేశ్వర పెద్దమ్మ బోనాలు





**రామన్నపేట ఆగస్టు 18 ప్రజాజ్యోతి**

రామన్నపేట మండలంలోని నిదాన పల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వీర బోనం ముస్తాద్దారి వంగల రవి ఇంట్లో నుండి బయలుదేరగా గౌడ కులస్తులు పెద్దమనుషుల సమక్షంలో అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తునా పాల్గొని ఓం నమశ్శివాయ స్మరణంతో స్వామి ఆటా పాటలతో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ బుచ్చిబాబు గౌడ్, గౌడ నాయకులు కొండ మల్లేశం గౌడ్, కట్టగూరి ప్రసాద్ బాబు, కొండ శ్రీనివాస్ గౌడ్, పోతగాని రామరాజు,కొండ అశోక్ గౌడ్, వీరమల్ల బిక్షం, సొసైటీ మాజీ చైర్మన్లు కొండ నడిపి మల్లయ్య, పోతగాని కిష్టయ్య, కొండ నడిపి శేఖర్, గౌడ కొణతం నాగభూషణం, బొడిగె రంగయ్య, కొండ లింగయ్య, గంగాపురం లక్ష్మయ్య, పబ్బతి ఆంజనేయులు, కొండ రాజేందర్, కొండ ఆంజనేయులు,కొండ నరేందర్, కొండ వెంకటేశం, బబ్బురి నరసింహ, కొండ మహేష్, సుర్వి ఉప్పలయ్య, కట్టగూరి పాండు, గంగాపురం నరేష్,గంగాపురం కాటం, వంగాల శివకుమార్ గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

భాస్కర్ కు దేవుడి ప్రతిమ అందజేస్తున్న దృశ్యం



ఆలేరు, ఆగస్టు 18(ప్రజా జ్యోతి): ఇటీవల వివాహమైన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాసుల భాస్కర్ దంపతులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆశీర్వదించారు. సోమవారం ఆలేరు పట్టణంలోని ఏడో వార్డులోని భాస్కర్ ఇంటికి స్వయంగా హాజరై నూతన వధువులను ఆశీర్వదించి సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎ. ఎజాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సియం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి...! - ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**మిర్యాలగూడ,ఆగస్టు 18, ( ప్రజాజ్యోతి ):-**



ఆపద కాలంలో అండగా ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఎమ్మెల్సీ ఎమ్ సి కోటిరెడ్డి. సోమవారం మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలలో వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద ప్రజలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన మిర్యాలగూడ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభనియోజకవర్గాలలో వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద ప్రజలకు సుమారు 25మంది లబ్ధిదారులకు రూ. 7,70,000ల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూనిరుపేద ప్రజలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న పేదలు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోచింతపల్లి మాజీ సర్పంచ్ బాణావత్ లలిత, మాలే సత్యంరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో పంచాయితీ సెక్రెటరీ చేతివటం

**పైసలివ్వండి బిల్లులు చేంచుకోండి**

**పాలక వీడు, ఆగష్టు 18(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగింది. ఇట్టి గ్రామానికి 157 ఇల్లు మంజూరు రావడం జరిగింది. ఒక్కొక్క ఇంటికి ఇందిరమ్మ బిల్లు మంజూరు చేయటం విషయంలో పంచాయతీ కార్యదర్శి ఒక ఇంటికి 30 నుంచి 50 వేలు వసూలు చేయడం జరుగుతుంది. కాసులు ఇవ్వని వారికి బిల్లు కూడా చేయడం లేదు పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పథకాలు అమలు చేస్తుంటే ఇవి నిజమైన పేదలకు చెందడం లేదు. ఇందిరమ్మ ఇళ్లు బిల్లులు రావాలంటే సెక్రటరీ కి మాములు ఇవ్వాల్సిందే ఇవ్వక పోతే బిల్లులు ఆగిపోతాయని,ఫోన్ ద్వారా మాట్లాడిన వాయిస్ రికార్డ్ ను సోషల్ మీడియా లో పెట్టటం తో వైరల్ అయింది. ఇలాంటి అధికారులపై తక్షణమే చర్య తీసుకోవాలి కఠినంగా శిక్షించాలిఅక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఈ కార్యదర్శి మాకొద్దు జాన్ పహాడ్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# విద్యార్థులకు టి షర్ట్స్ అందజేత

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)

మండలంలోని జుబ్లాక్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన నిడికొండ శివరాములు 22,000 వేల టి షర్ట్స్ అందజేశారు. అలాగే పాఠశాలలోని తెలుగు ఉపాధ్యాయురాలు మంజుల 6000 విలువ గల రెండు బ్యాండ్ వాయిద్య పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి ఏపిపిసి చైర్మన్ నర్సమ్మ, ఉపాధ్యాయులు కలీముద్దీన్,వెంకట్ రెడ్డి, విజయ లక్ష్మి, వేలంగిని మేరి, నర్సిరెడ్డి, మంజుల, జ్యోతి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# గాజాపై జరుగుతున్న మారణ హోమాన్ని ఆపండి

### శాంతియుత ర్యాలీ లో వేలాదిమంది కులమతాలకు అతీతంగా గాజా ప్రజల్ని కాపాడాలని

**నల్గొండ ఆగస్టు 18(ప్రజా జ్యోతి)**



నల్లగొండలో ఇజ్రాయిల్ యుద్ధంలో వేలాది మంది గాజా ప్రజలు మారణ హోమానికి వ్యతిరేకంగా ఉలేమా ఇ దీన్ ఆధ్వర్యంలో జరిగిన శాంతియుత ర్యాలీ లో వేలాదిమంది కులమతాలకు అతీతంగా పెద్దగడియారం సెంటర్లో జరిగిన సభలోమాట్లాడుతున్న..కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున. అమెరికన్ సామ్రాజ్యవాదుల చేతుల్లో కీలుబొమ్మగా మారిన ఇజ్రాయిల్ ఇజ్రాయిల్కు వత్తాసుగా గాజాను నిర్మూలించాలని ఈ కుట్ర ను సహించేది లేదు అని వెంటనే యుద్ధాన్ని ఆపాలి. గాజా ప్రజల్ని కాపాడాలని నల్గొండలో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సమాజంలోమనిషిని మనిషి చంపే హక్కు ఎవరికీ ఇవ్వలేదు అని ఇది అంత దుర్మార్గమైన దాడిఅని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలు ప్రజాతంత్ర వాదులు దీనిని ఖండించాలి అన్నారు. భారతీయులు ముక్తకంఠంతో యుద్ధన్నీ ఆపాలని నినదించాలని వారు కోరారు. యుద్ధంతో ఒరిగేది ఏమీ లేదు అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం తప్ప అని మండిపడ్డారు. అనంతరం ఉలేమాలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ కి మెమోరండం ఇచ్చారు. మెమోరాండం స్వీకరించిన అనంతరం ఉలేమాలు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వరకు చేరవేయాలని కలెక్టర్ కు విన్నవించారు. కానీ ఆశ్చర్యకరంగా జిల్లా కలెక్టర్ మెమోరండంను ప్రస్తావించడానికి బదులుగా ఉలేమా పండితులను అగౌరవపరిచేల మాట్లాడారు అని ఉలేమాలు ఆరోపిస్తున్నారు. కలెక్టర్ వెంటనే బహిరంగ సభను చెప్పాలని సోషల్ మీడియా వేదికగా ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ ఫేస్ బుక్ వంటి ఖాతాలలో పెద్ద ఎత్తున హ్యాష్ టాక్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉలేమా మత పెద్దలు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తునపాల్గొన్నవారు.

# హాస్టల్ బదిలీ చేయాలంటూ సబ్ కలెక్టర్ కు వినతి




**మిర్యాలగూడ, ఆగస్టు 18,( ప్రజాజ్యోతి ):**

పెద్దవూర మండలంలో వున్న హాస్టళ్ళలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున అట్టి హాస్టల్ ను గిరిజన తండాలు ఆవాసాలు ఎక్కువగా గల త్రిపురారం మండలం చెన్నయ్యపాలెం లో ఏర్పాటు చేయాలని కోరుతూ వివిధ కుల సంఘాలు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడలోని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ నాయక్ లు మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గం మండల పరిధిలో 33 గిరిజన తండాలో ఆవాసాలు ఉన్నాయని అక్కడ గిరిజన సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేస్తే అనేకమంది విద్యార్థులు పాఠశాలలో చేరే అవకాశం ఉందని అన్నారు. హాస్టల్ లేకపోవడంతో గిరిజన విద్యార్థులు బడి మధ్యలో మాని వేస్తున్నారని చెప్పారు. గిరిజన విద్యార్థులకు ఉపయోగపడే హాస్టల్ను తక్షణం త్రిపురారం మండలం చెన్నయ్యపాలెం గ్రామంలో బదిలీ చేసి తక్షణం ప్రారంభించాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో వివిధ సంఘాల నాయకులు సైదా నాయక్ రమేష్ నాయక్,సైదయ్య ఉన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**వలిగొండ ఆగస్టు 18 ప్రజా జ్యోతి**

వలిగొండ పట్టణ కేంద్రంలో బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను సోమవారం గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతికగా నిలిచారని సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొండూరు అంజయ్య, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్,పబ్బు స్వామి, బత్తిని సహదేవ్ గౌడ్, చెరుకు శివయ్య, మారగోని నరసింహ, కాసుల వెంకన్న, వంగాల అశోక్ గౌడ్, బత్తిని



నాగేష్ గౌడ్ ,బత్తిని చిన్న నాగేష్ గౌడ్, కొండూరు సాయి,బత్తిని అరుణ్, బొమ్మగాని మహేష్, మారగొని నరేష్, పబ్బు శెట్టయ్య, పబ్బు నాని గౌడ్, బత్తిని రాములు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నరసయ్య గౌడ్

**ఆత్మకూర్ ఎం ఆగస్టు 18(ప్రజా జ్యోతి)**

స్థానిక గౌడ సంఘం కార్యాలయంలో బహుజన యుద్ధవీరుడు మొగల్ పాలకుల అరాచకాలను భూస్వాములు దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన ధీరుడిగా చరిత్రకెక్కిన హైందవ యోధుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ రంగ సత్యనారాయణ గౌడ్ పొనగాని జాంగిర్ గౌడ్ గౌడ సంఘం నాయకులు పరకాల వెంకన్న గౌడ్ లోడి శంకర్ గౌడ్ పరకాల నరసయ్య గౌడ్ గడ్డం దశరథ గౌడ్ గుండ



గాని ఐలయ్య గౌడ్ పరకాల రాంబాబు గౌడ్ రంగ శీను గౌడ్ బబ్బురి లింగం గౌడ్ పోతగాని మల్లేశం గౌడ్ చెరుకు శ్రీను గౌడ్ లోడి రవి గౌడ్ బూడిద శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు

**కొండమల్లేపల్లి, ఆగస్టు 18,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో శ్రీకృష్ణుని జన్మాష్టమి పురస్కరించుకొని ఆదివారం రాత్రి నల్గొండ రోడ్డు పాత ఊరిలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉట్టి కొట్టిన యువకునికి (బోడ అశోక్ యాదవ్) శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యుల చేతులమీదుగా వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి,,ఎం ఏ సిరాజ్ ఖాన్, నాయిని ప్రభాకర్ రెడ్డి,బుచ్చిరెడ్డి, బూడిద వెంకటయ్య, ఎంఏ కైసర్ ఖాన్, కోట్ల జగదీష్,బూడిద మల్లేష్ యాదవ్, బోడ అంజి,బోడ శ్రీనివాస్, నల్లగాసు అనిల్ గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న ఆలేరు పోలీసులు

### మధుసూదన్ రెడ్డికి ప్రథమ చికిత్స చేస్తున్న పోలీసులు

ఆలేరు, ఆగస్టు18(ప్రజా జ్యోతి):ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామం వద్ద ఇక్కుర్తి గ్రామానికి చెందిన వంగాల మధుసూదన్ రెడ్డి ద్విచక్ర వాహనంపై నుండి అదుపుతప్పి తీవ్ర గాయాలు కాగా ఆ సమయంలో విధులలో భాగంగా పెట్రోలింగ్ చేస్తున్న ఆలేరు పోలీసులు అప్రమత్తంగా స్పందించి, వెంటనే ఆయనకు ప్రథమ చికిత్స చేసి 108 అంబులెన్స్ ద్వారా బాధితుడిని ఆలేరు ఏరియా ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంలో బాధితుడు, గ్రామ ప్రజలు పోలీసుల తక్షణ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. కానిస్టేబుల్స్ సైదులు, ప్రసాద్, నవీన్, అశోక్, నరేష్, బహదూర్ పేట గ్రామ ప్రజలు ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి రోటరీ క్లబ్ సేవలు అమోఘం : డి. ఈ. ఓ.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దూది వెంకటాపురం విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

**రాజాపేట ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)**




రాజాపేట మండల పరిధి లోని దూది వెంకటాపురం గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం భువనగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్. విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా విద్యా శాఖాధికారి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను దాతల ద్వారా పొందిన సౌకర్యాలను వినియోగించుకొని ప్రతిరోజు పాఠశాలకు హాజరవ్వాలని సూచించారు . రోటరీ క్లబ్ గవర్నర్ రామ్ ప్రసాద్ సుదీర్ఘ ఉపన్యాసం ఇస్తూ రోటరీ క్లబ్ ద్వారా అందించిన విస్తృత సేవలను వివరించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరి ఇలాంటి పాఠశాలలో పేద విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా రోటరి క్లబ్, భువనగిరి అధ్యక్షులు పి.ఆగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో అవసరం ఉన్న విద్యార్థులకు రోటరీ క్లబ్ ద్వారా అవసరాలు తీరుస్తామని తెలియజేశారు. రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి టి. వెంకటనారాయణ ప్రసంగిస్తూ విద్యార్థులకు ఇచ్చిన సైకిళ్ళను సక్రమంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. రాజాపేట ఎంఈఓ చందా రమేష్ మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలలకు బెంచెస్ అందించాలని రోటరీ క్లబ్ వాళ్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు శెట్టి బాలయ్య యాదవ్, బండారు శ్రీనివాసరావు లు పాల్గొని తమ సందేశాలను ఇచ్చారు. గత సంవత్సరం ఏడుగురికి, ఈ సంవత్సరం 15 మందికి సైకిళ్లు ఇచ్చినందుకు రోటరీ క్లబ్ భువనగిరి వారికి ప్రధానోధ్యాయిని ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయులు నరసింహచారి, వెంకటేశ్వర్లు, రవీందర్, శ్రీనివాస్, ఎలందర్ రెడ్డి, కనకయ్య, మధు, మౌనిక విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు జిల్లా విద్యాధికారి అన్ని తరగతులలో బోధనను పరిశీలించారు. వంటగదిని,, వంటపాత్రలను కూరగాయలను కూడా పరిశీలించారు. సంతోషం వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి ,వారి దినచర్య, ఆశయాలు గురించి అడిగి, వారికి సూచనలు ఇచ్చారు. డి ఈ ఓ కి, రామ్ ప్రసాద్ కి పాఠశాల తరపున ఆత్మీయ సన్మానాలు చేశారు.

# అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు ఈడబ్ల్యుఎస్ మోది ఇచ్చిన వరం

**సూర్యాపేట టౌన్, ఆగస్టు 18(ప్రజాజ్యోతి):**



అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు ఈడబ్ల్యుస్ పథకం ప్రధాని మోడీ సర్కార్ ఇచ్చిన ఒక వరమని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వలన సివిల్ సర్వీసెస్ పరీక్షలలో అగ్రవర్ణ పేదలు 87 మంది ర్యాంకులు సాధించారని తెలిపారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల దేశంలో అగ్రవర్ణము లో ఉన్న పేదలంతా నరేంద్ర మోడీకి రుణపడి ఉంటారని తెలిపారు. ఆర్యవైశ్యులను అగ్రవర్ణాలు గానే చూస్తున్నా రు తప్ప, వారిలో ఉన్న పేదలను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. రిజర్వేషన్లు ఇవ్వడం తప్పు కాదు కానీ ఆర్యవైశ్యుల్లో ఉన్న పేదలకు ఈడబ్ల్యూఎస్ ఇవ్వడం వల్ల కొంతమంది నాయకులు విమర్శిస్తున్నారని అది తగదని తెలిపారు.

# డీజే సీజ్ కేసు నమోదు

**గరిడేపల్లి, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):**



డీజే సీజ్ చేసి కేసు నమోదు చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం సర్వారం గ్రామంలో ఆదివారం గంగమ్మ జాతర సందర్భంగా రాత్రి సమయంలో అనుమతులు లేకుండా డీజే నిర్వహించినట్లు 100 డయల్ చేసి పిర్యాదు చేశారని తెలిపారు. పోలీస్ బృందం గ్రామానికి చేరుకొని డీజే నిర్వాహకుడు షేక్ మౌలాలి పై, డీజే కు ఉపయోగించిన ట్రాక్టర్ పై కేసు నమోదు చేశామన్నారు. ప్రజల ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు డీజే రద్దు చేశారని, వారి ఆదేశాలను కఠినంగా అమలు చేస్తామని హెచ్చరించారు. ఎటువంటి అనుమతులు లేకుండా డీజేలు పెట్టొదని ఆయన సూచించారు. ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో పండగలు జరుపుకోవాలని కోరారు.

## పుట్టగూడెంలో భర్త బాధలతో భార్య మృతి

**రాజపేట, ఆగస్టు 18 ( ప్రజాజ్యోతి)**

రాజపేట మండలం పరిధి లోని పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్య సుజాత తన భర్త అమృ బాధలు భరించలేక మృతి చెందినదని మృతురాలు సుజాత తల్లి మాడోత్ ప్పిప్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. సోమవారం ఎస్సై అనిల్ కుమార్ మృతురాలు సుజాత తల్లి పిప్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్య అమృ తో 2008 సంవత్సరంలో వివాహం జరగగా, ఒక కొడుకు రాకేష్ కూతురు జన్మించారని తెలిపారు. గతంలో తన కూతురు సుజాతను అల్లుడు అల్లుడు అమ్రు చేతులతో కొట్టి మానసికంగా బాధలు పెట్టగా పెద్దమనుషుల సమక్షంలో నచ్చచెప్పగా అతనిలో మార్పు రాలేదని తెలిపారు. 17వ, తేదీ రాత్రి భార్యాభర్తల మధ్య జరిగిన గొడవలతో



సుజాత స్పృహ కోల్పోగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా సుజాత మృతి చెందినట్లు తెలిపారు. తన కూతురు సుజాత మృతికి కారణం తన అల్లుడు పెట్టిన బాధలేనని ఫిర్యాదులో పేర్కొనగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ శవాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# గుంతల మాయమైన రోడ్డును బాగు చేయాలి....

## బస్సు సదుపాయం కల్పించాలి : నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి.

**రాజాపేట, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**

గుంతలుగా మారిన రోడ్డును మరమ్మతులు చేయించి బస్సు సౌకర్యం కల్పించాలని బస్సు సాధన సమితి సభ్యులు నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాజపేట మండలం నుండి ఆలేరు మండలంకు బస్సు సౌకర్యం లేక సోమారం, బొందుగుల, లక్ష్మక్క పల్లి, పారుపల్లి, గోధుమ కుంట, గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, హైదరాబాదుకు అతి సమీపంలో ఉండే గ్రామాలకు సరియైన రోడ్డు లేక గుంతలు పడి కంకర తేలి అధ్వానంగా మారాయని తెలిపారు. ఇట్టి గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ఇతర అవసరాలు పనుల కోసం వేరే గ్రామాలకు పట్టణాలు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ వాహనాలు ఆశ్రయించాల్సి వస్తుందని చెప్పారు. ముఖ్యంగా చదువుకునే విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా రాజపేట రెవెన్యూ మండలానికి, ఆలేరు ఏరియా ఆస్పత్రికి, కళాశాలలకు ప్రయాణించడానికి ఈ గ్రామంలోని విద్యార్థులు, ప్రజలు గమ్యస్థానం చేరుకోవడానికి నానా కష్టాలు పడుతున్నారని ఈ విషయంపై వెంటనే స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వసతిని మెరుగు పరిచి బస్సు సౌకర్యం కల్పించాలని రోడ్డు, బస్సు సాధన సమితి సభ్యులు నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రాము కోనేటి, శ్రీకాంత్ చైతన్య లు కోరారు. రోడ్డు, బస్సు సాధన సమితి సభ్యుడు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బస్సు సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు



పడుతున్నామని విద్యార్థులు సకాలంలో పాఠశాలలకు, కళాశాలలకు చేరుకోలేక చదువులకు దూరం అవుతున్నారని, రోడ్డు కంకర తేలి గుంతలమాయవడంతో ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాహనాలు నడపాలిసి వస్తుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేసి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

# ప్రజావాణికి 62 దరఖాస్తులు

**సూర్యాపేట కలెక్టరేట్, ఆగస్టు 18(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 26 దరఖాస్తులు, ఎంపిడిఓ లకి 9, మున్సిపల్ కమిషనర్లకి 5, ఎంప్లాయి మెంట్ అధికారికి 5, మిగిలిన 17 దరఖాస్తులు ఇతర శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 62 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని వాటిని వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డిఎ పిడి వివి అప్పారావు, డి ఎఫ్ ఒ సతీష్



కుమార్, డి పి ఒ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సి పి ఒ కిషన్, సంక్షేమ అధికారిదయానంద రాణి, శ్రీనివాస్, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపన మహోత్సవం



నాంపల్లి, ఆగస్టు,18(ప్రజాజ్యోతి)

మండలంలోని గట్ల మల్లెపల్లి గ్రామంలో శారదా చంద్రమౌళీశ్వర ఆలయ ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. వేద పండితులు ఉదయం నుంచే ఆలయంలో గణపతి పూజ, స్వస్తిపుణ్యావాచనం, మాతృక, నాందీ, ఆయురారోపణం, రక్షాబంధనం, అఖండ దీప స్థాపన, అగ్ని ప్రతిష్ట,గణపతి హోమం ,జలాధివాసం, రుద్ర హోమం, ప్రాణ ప్రతిష్ట, బలి ప్రధానం, మహాపూర్ణవతి, మంగళహారతి, మంత్రపుష్పం, ప్రత్యేక హోమం, పూజలు చేపట్టారు. వేద పండితులు బ్రహ్మశ్రీ అనంతాచార్యులు వేద మంత్రోచ్ఛారణల నడుమ ఓం నమశ్శివాయ అంటూ భక్తులు భక్తి పరవశంతో ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపన దిగ్విజయంగా చేపట్టారు. చుట్టుపక్కల భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి, ముడుపులు చెల్లించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన మహోత్సవం కార్యక్రమాన్ని దేవాలయ నిర్మాణ కర్త గుడుగుంట్ల లచ్చయ్య మరియు కుమారులు, కోడళ్ళు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుడుగుంట్ల మురళి– లక్ష్మి, కోటేష్ – లక్ష్మి, సురేష్ కుమార్– ప్రియదర్శిని, సత్యనారాయణ– వరలక్ష్మి మరియు గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో ఘనంగా కంఠమహేశ్వరుని బోనాలు

వలిగొండ ఆగస్టు 18 ప్రజా జ్యోతి

వలిగొండ పట్టణ కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి లకు సోమవారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను పసుపు కుంకుమలతో అలంకరించి డప్పు చప్పుళ్ళు శివసత్తుల పూనకాల నడుమ యువకులు ఉత్సాహంతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా చెరువు సమీపంలో గల ఆలయం వద్దకు చేరుకొని నైవేద్యాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మారగోని మల్లయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు కొండూరు అంజయ్య,మారగొని నరసింహ, పబ్బు ఉపేందర్ బోస్, బత్తిని సహదేవ్,పబ్బు స్వామి, కాసుల వెంకన్న, మారగోని బిక్షపతి,



రాగిరి సత్యనారాయణ, మారగోని బాలరాజు,మారగోని శ్రీనివాస్, విష్ణు, బత్తిని పాండు,బత్తిని చిన్న నాగేష్ గౌడ్,పబ్బు శివ, రాగీరు మధుబత్తిని చిన్న వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సేవా భావంతో వైద్యం అందించాలి

**రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**

**చౌటుప్పల్ లో వాసవి మెటర్నిటీ హాస్పిటల్ ప్రారంభం**

చౌటుప్పల్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి ) :





వ్యాపార ధృక్పథంతో కాకుండా సేవా భావంతో వైద్యం అందించాలని చౌటుప్పల్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి మెటర్నిటీ హాస్పటల్ ను సోమవారం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅత్యాధునిక సాంకేతిక సదుపాయాలు, మెరుగైన పరిజ్ఞానం కలిగిన వైద్యులతో వాసవి మెటర్నిటీ హాస్పటల్ ప్రారంభించడం అభినందనీయమన్నారు.వ్యాపార ధృక్పథంతో కాకుండా సేవా భావంతో వైద్యం అందించాలని సూచించారు.సాధారణ ప్రజలకు అందుబాటు ధరల్లోనే నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని కోరారు.వాసవి మేటర్నిటీ హాస్పటల్ ఆసుపత్రి ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తూ ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలతో ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకొచ్చిన డాక్టర్ సూరపల్లి ఉమామహేశ్వరి దేవి ని ఆయన అభినందించారు. అనంతరం డాక్టర్ ఉమామహేశ్వర్ దేవి మాట్లాడుతూ అదునాతన సాంకేతికతతో, ఆధునిక యంత్ర పరికరాలతో మహిళలకు నాణ్యమైన ఆధునిక చికిత్సను అందించడమే లక్ష్యంగా చౌటుప్పల్ పట్టణంలోని గాంధీ పార్కు పక్కన గత 5 సంవత్సరముల నుండి గైనకాలజిస్ట్) ప్రసూతి వైద్యురాలిగా మహిళలకు సేవలను అందిస్తున్నానని, హాస్పిటల్ ను ఇప్పుడు విద్యానగర్ కాలనీకి మార్చడం జరిగిందని, ప్రజలు గమనించాలని ఆమె కోరారు. త్రీడీ స్కానింగ్ మిషన్ సౌకర్యంతో.. సమగ్ర మహిళల ఆరోగ్య సేవలకు గాను సాధారణ తనిఖీల నుండి ప్రత్యేక చికిత్సల వరకు విస్తృత శ్రేణి స్త్రీ జననేంద్రియ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన పలువురు ప్రముఖులను డాక్టర్ సూరపల్లి ఉమామహేశ్వరి దేవి– బాలసుబ్రమణ్యం దంపతులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేసు యాదవ్, చింతల సాయిలు, వైద్యులు పాండురంగం, శ్రీనివాస ప్రసాద్, వీరన్న, వెంకటేశం పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పనిలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

**మెప్మాను అగ్రభాగాన్ని నిలిపేందుకు కృషి చేయాలి**

**మెప్మా పిడి సిహెచ్ హనుమంత్ రెడ్డి**

కోదాడ టౌన్,ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):



కోదాడ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మెప్మా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వందరోజుల యాక్షన్ ప్లాన్లో మెప్మా సిబ్బంది, ఆర్పీల పనితీరును పర్యవేక్షించి కొత్త సంఘాల ఏర్పాటు, వీధి విక్రయదారుల సంఘాల ఏర్పాటు,. బ్యాంకు నుండి తీసుకున్న రుణాల పైన బకాయి పడ్డ సంఘాల పైన పర్యవేక్షణ చేసి మెప్మాను అగ్ర భాగాన ఉంచాలని సూచించారు. సిబ్బంది ఆర్పీలు పనిచేయని వారిని తక్షణమే వెదురు నుండి తొలగిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి ఓ వెంకన్న, శ్రీనిధి మేనేజర్ రామారావు, సి ఎల్ ఆర్ పి రాణి, విజయ రాణి, టి ఎస్ ఆర్ పి చంద్రిక, డేటా ఎంట్రీ ఆపరేటర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

పాలక వీడు, ఆగష్టు 18(ప్రజా జ్యోతి):



పాలక వీడు మండలం జాన్ పహాడ్ పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ, కలెక్టర్ లను కోరినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు బిల్ మంజూరు. చేయాలంటే డబ్బులు డిమాండ్ చేశాడని సోషల్ మీడియాలో ఆడియో రికార్డింగ్ వైరల్ కావడం తన దృష్టికి రాగానే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఆయన మీడియా కు తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 175వ జయంతి వేడుకలు

భువనగిరి ఆగస్టు18(ప్రజాజ్యోతి న్యూస్)



పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప బహుజన విప్లవకారుడు, ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం కలెకరేట్లో వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న 1650 లో జన్మించారని, తండ్రి మరణించగా తల్లి ఆదేశాలతో గౌడ కులవృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డ పై దళిత బహుజన మైనారిటీలతో కలిసి ప్రజారాజ్యాన్ని నిర్మించారని అన్నారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సి ఈ ఓ శోభా రాణి, రెవిన్యూ అధికారులు కార్యాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ షీ టీం ఎస్సైగా మల్లేష్ బాధ్యతలు స్వీకరణ

**కోదాడ టౌన్,ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):**




కోదాడ సబ్ డివిజన్ షీ టీం ఎస్ఐగా వి.మల్లేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కోదాడ పట్టణంలో ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తించిన మల్లేష్ సూర్యాపేట విఆర్ కు బదిలీ అయ్యారు. సూర్యాపేట విఆర్ నుంచి కోదాడ సబ్ డివిజన్ షీ టీం ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ.... కోదాడ సబ్ డివిజన్ పరిధిలో మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మహిళలు ఎవరైనా వేధింపులకు గురైతే నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. కళాశాలల వద్ద పట్ల ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తించిన, ర్యాగింగ్ కు పాల్పడిన విద్యార్థినీలు నేరుగా 8712582080 ఫోన్ చేయగలరని కోరారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మల్లేష్ కు పలువురు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీకృష్ణుడి నిజభావాన్ని తెలిపిన త్రైత సిద్ధాంత భగవద్గీత

కోదాడ రూరల్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి)

కాపుగల్లు ఘనంగా శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు

330 మందికి పైగా స్వామీజీలు భగవద్గీతకు వివరణ వ్రాసినప్పటికీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వివరణ వ్రాసిన త్రైత సిద్ధాంత భగవద్గీత శ్రీకృష్ణుడి నిజభావాన్ని బహిర్గతం చేసిందని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా కృష్ణ మందిరం ఆవరణలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ ప్రతిమను పల్లకిలో ఉంచి ఘనంగా ఊరిగించారు. ఆయన మాట్లాడుతూ త్రైత సిద్ధాంతం ఆధారంగా ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు 101 గ్రంథాలు రచించి దేవుడి జ్ఞానాన్ని శాస్త్రబద్ధంగా బోధిస్తే కొంతమంది ఏమీ చదవకుండా, వినకుండా త్రైత సిద్ధాంత గ్రంథాలపై విమర్శలు చేయడం విచారకరం అన్నారు. త్రైత సిద్ధాంత గ్రంథాలపై





విమర్శలు చేసేవారు ముందుగా గ్రంథాన్ని పూర్తిగా చదివిన తర్వాత అభ్యంతరం ఉన్న వాక్యం గురించి అడిగితే బాగుంటుందన్నారు. ఎలాంటి ఆధారాలు చూపకుండా ఆరోపణలు చేయడం తగదన్నారు. వేడుకల్లో ముత్తవరపు సుబ్బారావు, శైలజ, చందన, చరణ్, వంగాల మహేష్, విజయ, శ్రేయ, సాయి, ఉల్లి రాము, అరుణ, జాస్తి శివరామకృష్ణ, రమ్య, ఆదిత్య, తత్య, సైదా, సత్యంతో పాటు భక్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల కబ్జాలను కట్టడి చేయాలంటూ...! తహసీల్దార్, ఇరిగేషన్ డి ఈ లకు ఫిర్యాదు





**మిర్యాలగూడ, ఆగస్టు 18,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడలో జరుగుతున్న ప్రభుత్వ భూముల అక్రమ కబ్జాలను కట్టడి చేయాలంటూ సోమవారం సమాచార హక్కుల సాధన స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు చిలుముల కొండలు మిర్యాలగూడ తహసీల్దార్, ఇరిగేషన్ శాఖ డీఈ లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమిర్యాలగూడ పట్టణ, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తాళ్లగడ్డ 3వ వార్డులోని ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన ప్రభుత్వ భూమిలోని సర్వేనెంబర్ 60,61,( మల్లె తోట) లోని 3.14 గుంటలు ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేశారని, లేఔట్ 05 మరియు 07 లోని(వాటర్ ట్యాంక్, పార్క్ ఏరియా) ప్రభుత్వ సీలింగ్ భూమిని కొందరు భూభాకాసురులు సుమారు నాలుగు ఎకరాల భూమిని కబ్జా చేసి,అమాయకపు ప్రజలకు తక్కువ డబ్బులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇట్టి సర్వే నెంబర్ ల లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని గతంలో అధికారులకు ఫిర్యాదులు చేయగా,నామమాత్రపు సర్వేలు చేసి అక్రమ కట్టడాలను కూల్చివేసి హద్దులు ఏర్పాటు చేసినప్పటికీ మరలా కొందరు యదేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నారని, ప్రభుత్వం వారు పెట్టిన బోర్డును సైతం తొలగించి కబ్జాదారులు మితిమీరి పోతున్నారని, అయినా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ కాలనీకి ఆనుకొని వున్న సర్వే నెంబర్ 519 చిన్న చెరువు పక్కన భూమిని మరియు 118 లోని నిర్మాణాల వల్ల పందిళ్ళపల్లి చెరువు కు సంబంధించిన తూము కాలువను సైతం ఆక్రమించి వెంచర్ యొక్క ప్రహరీలు నిర్మించి విక్రయాలుచేపడుతున్నారని అన్నారు. ఇట్టి భూ బకాసురుల నుండి ప్రభుత్వ భూములను, అమాయక ప్రజలను కాపాడాలని కోరారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## బీబీనగర్లోని చిన్నేరు వాగును పరిశీలించి కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ఆగస్టు18(ప్రజాజ్యోతి న్యూస్):**

భారీ వర్షాలు కురుస్తున్నందున చెరువులు, వాగుల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం బీబీనగర్ మండల కేంద్రంలో ఉధృతంగా ప్రవహిస్తున్న చిన్నేరు నది వాగు ని పరిశీలించిన జిల్లా కలెక్టర్. జిల్లా లో ఇటీవల కురిసిన వర్షాలకి చెరువులు నిండి వాగులు పొంగి పొర్లుతున్నాయి .దీంతో కొన్ని చోట్ల రోడ్లు మూసివేయడం జరిగిందని తెలిపారు.కొంత మంది వాహనదారులు మాకు ఎం కాదు లే అని వాగులు దాటే ప్రయత్నం చేస్తున్నారని అలా చేయడం సరికాదని అన్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడం వలన ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రజలు అలాంటి చర్యలకు పాల్పడవద్దని అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 18,(ప్రజాజ్యోతి):**

మల్లేపల్లి పట్టణానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్,సంస్కృతి పాఠశాలల కరస్పాండెంట్ కట్ట వెంకటరెడ్డి శిరీష దంపతుల కుమారులు శ్రియాన్స్ రెడ్డి,దేవాన్ష్ రెడ్డి ల నూతన పంచకట్టు వస్త్రాలంకరణ కార్యక్రమాన్ని కేఎంఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చందంపేట మండలం పి ఎస్ సి ఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం మల్లేపల్లి మండల అధ్యక్షులు లాలునాయక్,ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్,కోల్ ముంతల్ పహాడ్ మాజీ ఎంపీటీసీ రాణి రాజు నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాజేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కొర్ర నాగరాజు నాయక్, కొత్త బయి మాజీ సర్పంచ్ జబ్బు యాదయ్య యాదవ్, సుఖ్యా నాయక్, జేమ్లా, లక్ష్మణ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



# కంఠమహేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎస్సై వి యుగంధర్ గౌడ్

**వలిగొండ ఆగస్టు 18 ప్రజా జ్యోతి**

వలిగొండ పట్టణ కేంద్రంలో కంఠమహేశ్వరుని బోనాల పండుగ పురస్కరించుకొని సోమవారం స్థానిక ఎస్సై వి.యుగంధర్ గౌడ్ కంఠమహేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షుడు కొండూరు అంజయ్య ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, మారగోని మల్లయ్య, నరసింహ, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, పబ్బుస్వామి, మల్లయ్య, శెట్టయ్య, చెరుకు శివయ్య, బత్తిని చిన్న నాగేష్, మారగోని విష్ణు, కొండూరు సాయి, మారగోని సతీష్, బత్తిని కృష్ణ, బత్తిని బిక్షపతి,పబ్బు శివ, నాని, రాగీరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# దేవలమ్మ నాగారంలో కమనీయంగా ఉట్ల వేడుక



**చౌటుప్పల్, ఆగస్టు 18:**

కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా సోమవారం సాయంత్రం దేవలమ్మ నాగారం గ్రామంలో పాల ఉట్ల వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం ఆవరణంలో ఆలయ కమిటీ చైర్మన్ పన్నాల రాజు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్ల వేడుకల్లో యాదవ యువకులు పాల్గొని ఉట్లను పగుల గొట్టారు. ఓ వైపు వర్షపు జల్లులు పడుతున్నా చిన్నారులు గోపిక, శ్రీకృష్ణుడు వేషధారణలో నృత్య ప్రదర్శనలు కోలాహలం మధ్య కమనీయం గా సాగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆగస్టు 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం రాత్రి ఆమె కట్టంగూరు మండలం, అయిటిపాముల లోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల వంటగదిని, పాఠశాల పరిసరాలను, పరిశుభ్రతను, డైనింగ్ హాల్ ను



పరిశీలించారు. అంతేకాక విద్యార్థులకు వండిన వంటలను తనిఖీ చేశారు. అన్నం మెత్తగా అవడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ సరైన మోతాదులో వంట వండాలని వంటవారిని ఆదేశించారు. వంటగది, డైనింగ్ హాలుకు ఇదివరకే నిధులు మంజూరు చేసినందున త్వరితగతన స్థానిక శాసనసభ్యుల ద్వారా పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ ప్రాజెక్టుకు భారీగా కొనసాగుతున్న వరద ఉధృతి

## ప్రాజెక్టు26 క్రస్ట్ గేట్ల ద్వారా,276,800,లక్షల క్యూసెక్కులు నీరు దిగువకు విడుదల

## ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,370309 క్యూసెక్కులు,

## పాల పొంగుల కృష్ణమ్మ దిగువకు పరుగులు

## పర్యాటక్కుల పరవాసం





**నాగార్జునసాగర్ ఆగస్టు18 (ప్రజాజ్యోతి)**

రెండు తెలుగు రాష్ట్రాలలో ఐదు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణ పరివాహకః ప్రాజెక్టులలో భారీగా జలకళ కనిపిస్తుంది, ఈ నేపథ్యంలో ఎగువనున్న, తుంగబద్ర, జూరాల, ప్రాజెక్టులు పొంగి పొరుతున్నాయి, ఈ నేపథ్యంలో శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది, ప్రస్తుతం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో:3,29,145 క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది, అదేవిధంగా, ఔట్ ఫ్లో3,70,789 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది, ప్రాజెక్టు10 రేడియల్ క్రెస్టు గేట్లు,12 అడుగులు మేర ఎత్తి నీటిని ప్రాజెక్ట్ అధికారులు విడుదల చేస్తున్నారు, దిగువనున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సోమవారం సాయంత్రానికి, ప్రాజెక్టు భారీగా వరద ఉధృతి కొనసాగుతుంది, ఇన్ ఫ్లో:370,309, క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు కొనసాగుతుంది, ప్రాజెక్టు26 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా,276800 క్యూసెక్కుల,నీరు కొనసాగుతుంది, ఇందులో 12 గేట్లు, పది అడుగులు,14 గేట్లు, ఐదు అడుగులు, నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు, కాగా ప్రస్తుత నీటిమట్టం 585.70, అడుగులకు చేరుకుంది, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 299.4545, టీఎంసీల నీరు నిల్వ ఉంది, సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 6,006, క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా4,949, క్యూసెక్కులు, మెయిన్ పవర్ హౌస్ ద్వారా 28460, క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 2400, క్యూసెక్కులు ,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు.

## బొక్కమంతలపాడు గ్రామంలో మిషన్ పరివర్తనపై అవగాహన సదస్సు

నిడమనూరు, ఆగస్టు18(ప్రజాజ్యోతి): మిషన్ పరివర్తనలో భాగంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు హలియ



సీఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సురేష్ ల సమక్షంలో నిడమనూరు మండలంలోని బొక్కమంతులపహాడ్ గ్రామంలో సోమవారం సాయంత్రం మిషన్ ఆర్ఆర్ఆర్, సిపిఆర్ టెస్ట్, మిషన్ పరివర్తనలపై 108సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిటిఆర్ బి రాజు, జాగృతి పోలీస్ కళాబృందం ఇంచార్జి ఎస్ కే హుస్సేన్,108 సిబ్బంది గిరి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## మనీ ప్రైస్ విద్యార్థికిఅందజేసిన టీజీ లింగం

నార్కట్ పల్లి, ఆగస్టు18(ప్రజా జ్యోతి):

నార్కట్ పల్లి పట్టణం లో జిల్లా పరిషత్ హై స్కూల్ లో మాలతి విద్యార్థిని పదో తరగతిలో 515 మార్కులు సాధించి పోలిశెట్టి లో 2667 ర్యాంకు సాధించిన సందర్భంలో సోమవారం నాడు హై స్కూల్ ఆవరణలోనేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు టీజీ లింగం గౌడ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాములు ఆధ్వర్యంలో మాలతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లి సత్యవతి, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# అన్నదానం మహా పుణ్య కార్యం

## -తహసిల్దార్ చంద్రశేఖర్ -ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్

**మునగాల ఆగస్టు18 (ప్రజా జ్యోతి):-**



అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా పుణ్య కార్యం అని, పండుగలు ఉత్సవాలు జాతరల సందర్భంగా అలాంటి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని స్థానిక తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని స్థానిక చెరువు గట్టు నందు మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల సందర్భంగా, మునగాల గ్రామానికి చెందిన ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు తొంగంటి వేలాద్రి హైమావతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ఈ సందర్భంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని కావున ప్రతి ఒక్కరం ఎదుటివారి ఆఖరి తీర్చేందుకు అన్నదానం నిర్వహించడం గొప్ప విషయం అనిదేవాలయ ఉత్సవాల సందర్భంగా 1500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన తొగంటి వేలాద్రి హైమావతి దంపతులను, మరియు మడేలేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులను వారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు, కార్యక్రమంలో మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, దేవాలయ విగ్రహాల దాత కందకట్ల శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు, తంగేళ్ల నాగేశ్వరరావు, ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ సభ్యులు రజక సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో పలు గ్రామాల్లో వనవాసం వెళ్ళిన ప్రజలు

నార్కట్ పల్లి, ఆగస్టు18(ప్రజా జ్యోతి ) : మండలంలో పలు గ్రామాల్లో సోమవారం రోజున వనవాసం వెళ్ళి పచ్చని చెట్ల కింద వండుకొని తిని సరదాగా కాసేపు ఉండి మళ్ళి ఇంటికి బయలు దేరారు.





చౌడంపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులు , కొండపాకొని గూడెం, దాసరిగూడం ప్రజలు సుఖసంతోషాలతో శ్రావణ మాసంలో వనభోజనాలు వెళ్ళడం వలన మంచి జరుగుతుందన్నారు. ఈ వనవాసం కార్యక్రమాల్లో జేరిపోతుల చిన్న సత్తయ్య గౌడ్, చెర్కుపల్లి శాంతి కుమార్, చెర్కుపల్లి శ్రీనివాస్, గోపాల్, శ్రీనివాస్ గౌడ్, తిరుమలేశ్, రవీ, శంకర్, కిరణ్, దుబ్బ మధు, మల్లేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమ బోర్డుకు నిధులు మంజూరు చేయాలి

## -బీసీ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమన్న గౌడ్

**మునగాల ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):-**

దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు లో పెండింగ్ క్లైమూలకు నిధులను విడుదల చేయాలని బీసీ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమన్న గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధ%శీ% మునగాల మండల ఐదవ మహాసభ సభలో (బీసీ డబ్ల్యూ ) బిల్డింగ్ అదర్ కాంట్రాక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎలక సోమన్న మాట్లాడుతూ భవనాల బహుళ అంతస్తులు నిర్మిస్తున్న తాపీ మేస్త్రిలు మట్టి పనివారు రాడ్ బెండింగ్ సెంట్రింగ్ కాంక్రీట్ కార్పెంటర్స్ పెయింటర్స్ టైల్స్ మార్బుల్స్ ఎలక్ట్రిషన్ హౌస్ వెల్డింగ్ మొదలగు వృత్తంలో పనిచేస్తున్న కార్మికుల పాత్ర అమోఘమైనది దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు కొరకు సీఐటీయూ సహకారంతో ఆయిక పోరాటాలు చేసిన ఫలితంగా 1996లో భవన నిర్మాణ కార్మిక కేంద్ర చట్టం ఏర్పడిందని దేశవ్యాప్తంగా వేల్పూరు బోర్డు సంక్షేమ పథకాలను సాధించుకోగలిగాము అని అన్నారు లేబర్ కోడ్ ల రద్దు చెయ్యాలని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికుల ఐక్యం చేసి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు



మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ క్లైమూలను తక్షణమే పరిష్కరించాలని 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు 9000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని పనిముట్లు కొనుగోలుకు ఆర్థిక సహాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, షేక్ పాషా, ఎస్.కె సైదా,కోలా ఆంజనేయులు, షేక్ జాన్ పాషా, ఎస్ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులు షేక్ దస్తగిరి, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి ఎం నాగేంద్రబాబు వీరితో పాటు 25 మందిని నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది 9 మంది ఆఫీస్ బేరర్ ను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.

# పాఠశాలను అన్ని సౌకర్యాలు ఉన్న భవనానికి మార్చాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ ఆగస్టు 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా నకిరేకల్ లోని మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల లో సరైన వసతులు లేని కారణంగా తక్షణమే పాఠశాలను అన్ని సౌకర్యాలు ఉన్న భవనానికి మార్చాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మైనార్టీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల రీజినల్ కో-ఆర్డినేటర్ ను ఆదేశించారు. సోమవారం ఆమె నకిరేకల్ లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవనం మొత్తం తిరిగి పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత భవనంలో విద్యార్థులకు సరిపడా మౌలిక వసతులు లేవని, అందువల్ల వెంటనే పాఠశాల భవనాన్ని ఇతర భవనంలోకి మార్చాలని ఆర్ సి ఓ ను ,నల్గొండ ఆర్డీవోను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నకిరేకల్ మండలం చందుబట్లలోని ఓ కాలనీలో తాగునీటి సమస్య ను పరిష్కరించేందుకు 80 వేల రూపాయలు మంజూరు చేసినప్పటికీ ఇంకా పనులు పూర్తి కాకపోవడంపై ఆమె ఆర్ డబ్ల్యు ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎనిమిది రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, ఉన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు, మొక్కలు నాటడం శ్రమదానం, పరిశుభ్రత వంటి కార్యక్రమాలను చేపట్టాలి ..జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ఆగస్టు 18(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

: విద్యార్థులు చదువుతోపాటు, మొక్కలు నాటడం శ్రమదానం, పరిశుభ్రత వంటి కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ బాగా చదువుకోవాలని, అందరికీ మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు చదువు ఒక్కటే మార్గం అని,



ముందే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. చదువుతోపాటు, మొక్కలు నాటడం, శ్రమదానం చేయటం, పరిశుభ్రత కార్యక్రమాలు వంటివి విద్యార్థి దశ నుండి చేపట్టాలని, ఇలాంటి కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని అన్నారు. జిల్లాలో వనమహోత్సవం కింద పెద్ద ఎత్తున మొక్కలను నాటుతున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ,ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

